ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 088 గురువారం 15-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

పాలకుడిని కాదు.. ప్రజా సేవకుడినే..

నిత్యం ప్రజల్లోనే ఉంటున్నా.. ప్రజా సమస్యల కోసమే పని చేస్తున్నా..
వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే.. నాయిని..






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

నేనెప్పుడూ పాలకుడిని కాదు.. ప్రజా సేవకుడినే. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటూ,వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నా. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు క్యాంపు కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని 31వ ,50 వ డివిజన్ పరిధిలోని దీన్ దయాళ్ నగర్‌లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకు స్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. శాయం పేట డివిజన్‌లో గత మూడేళ్లు గా అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపా రు. పూర్తి స్థాయి గ్రామీణ వాతా వరణం కలిగిన శాయంపేట డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొ న్నారు.

గతంలో శాయంపేట పరిధిలోని కొన్ని కాలనీలకు ఎమ్మెల్యేలు సైతం పర్యటించని పరిస్థితి ఉండేదని, తాను గెలిచిన నాటి నుంచి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు.ఇప్పటికే పలు కాలనీ ల్లో అంతర్గత రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని వివరిం చారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందేలా కృషి చేశామని తెలిపారు. ఇంకా ఇళ్లు మంజూరు కావాల్సిన అర్హులైన లబ్ధిదారు లు ఉన్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రానున్న రోజుల్లో అర్హులందరికీ ఇందిర మ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి పలు స్థానిక సమస్యలను తీసుకువచ్చారు. వాటిలో కొన్నింటిని అక్కడి కక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరిం చేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే, మిగిలిన సమస్య లను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు అందు బాటులో ఉంటూ, వారి అవస రాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచా ర్జ్, మీడియా కమ్యూనికేషన్ కమిటీ చైర్మన్ మార్క విజయ్,మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు, డిసిసి కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్, మరియు ఓరుగల్లు వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు వల్లేపు చంద్రయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులు వల్లెపు సంపత్, ప్రధాన కార్యదర్శి వల్లేపు అశోక్, గౌరవ అధ్యక్షులు అలకుంట్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అలంకరణలో భద్రకాళి అమ్మవారు
భక్తులతో కిటకిటలాడిన ఆలయం



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీ శరన్నవరాత్ర మహటరీత్సవములు నాల్గవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గం। 04-00లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అమ్మవారిని మహాలక్ష్మి గా అలంకరించి పూజారాధనలు జరిపారు. మంత్రదీక్ష తీసుకొని సాధకుడు మంత్రానుష్ఠానం చేస్తుండగా అమ్మవారు ధనమూలమిదం జగత్ అని కదా అందుకోసం సాధకుడి అనుష్ఠానం పట్ల ప్రసన్నమైన అమ్మవారు సాధకుడికి అమితమైన ఐశ్వర్యాన్నిస్తుంది అనటానికి సంకేతంగా అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించడంలోని నేపధ్యం, నవరాత్రులలో మహాలక్ష్మి రూపంలోని దర్శించిన భక్తులకు అఖండలక్ష్మి ప్రాప్తి కలిగిస్తుంది. నవదుర్గా కల్పోక్త నవరాత్ర పూజా విధానాన్ని అనుసరించి అమ్మవారిని కూష్మాండీ మరియు గిరిజ క్రమాలలో పూజారాధనలు జరిపారు. ఈ రోజు సాధకుని మనస్సు అనాహత చక్రం నందు స్థిరమౌతుంది. కావున ఈ దినమున సాధకుడు మిక్కిలి పవిత్రమైన మనస్సుతో కూష్మాండాదేవి స్వరూపాన్ని ధ్యానిస్తూ పూజలు జరపాలి. తద్వార అమ్మవారు భక్తుడి ఉపాసనకు పరితృప్తయై అసురీ శక్తులను భక్తుల నుండి దూరం చేస్తుంది. గిరిజా క్రమంలో ఆరాధింపబడిన అమ్మవారు సాధకులకు సకల సౌభాగ్యాలు ప్రాప్తింప జేస్తుంది. ఈ రోజు అమ్మవారిని ఉదయం సూర్యప్రభ వాహనం మీద సాయంకాలం హంస వాహనం మీద ఊరేగింపు జరిపారు. ఉ దయం సూర్యప్రభ వాహనం మీద సావిత్రిగా అలంకరించి సాయంకాలం హంస వాహనంపై బ్రాహ్మీమాతగా అలంకరించి ఊరేగించారు. సూర్యప్రభ వాహనం మీద సావిత్రి మాతగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించిన వారికి ధర్మశ్రద్ధ ఏర్పడుతుంది. యతో ధర్మ స్థతో జయ అని కదా శాస్త్ర వచనం. ధర్మాన్ని నమ్ముకున్నవాడు విజయం సాధిస్తాడు.

అట్లాగే హంస వాహనం మీద బ్రహ్మీమాతగా ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన మేధాశక్తి కలిగి ఉంటాడు. మంచి, చెడు విచక్షణ కలిగి ఉంటాడని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.ఈ రోజు కార్యక్రమాలకు గంద్ర భూపాల్ రెడ్డి-రూపా దంపతులు, గంద్ర అభిలాష్ రెడ్డి-దివ్య దంపతులు, గంద్ర సాయికృష్ణారెడ్డి-భావనాంజలి దంపతులు, అనసూరి శ్రీనివాస్-బాలజనని దంపతులు, అట్టం శంతన్ పటేల్- శ్రీగంధ దంపతులు, ముప్పిడి సుధీర్ రెడ్డి- అర్పిత తదితరులు ఉభయదాతలుగా వ్యవహరించారు. పూజానంతరం ఉభయదాతలకు శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ప్రత్యేక క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం మరియు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లను ఆలయ ఈ.ఓ రామల సునీత పర్యవేక్షించారు. దేవాలయమును సందర్శించిన భక్తులందరికీ శ్రీ భద్రకాళీ సేవా నమితి కన్వీనర్ శ్రీ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి అశేష అన్నదానం నిర్వహించారు.ఈ రోజు అమ్మవారిని తొగుట పీఠాధీశ్వరులు శ్రీ మాధవానంద సరస్వతీ స్వామివారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన స్వామివారికి ఆలయ ఈఓ రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో భక్తులను ఉద్దేశ్యించి తమ అనుగ్రహ భాషణం తెలిపారు. అనంతరం దేవాలయములో తయారు చేయబడుచున్న నూతన రధమును పరిశీలించారు. సాయంకాలం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా హరికథ, భక్తి సంగీతం, కర్ణాటక సంగీతం మరియు కూచిపూడి నృత్యాలు భక్తులను ఎంతగానో అలరించాయి.

మంథని ప్రభుత్వ పశు వైద్యశాల
పనితీరు చూడండి ఎలా ఉందో..?

మధ్యాహ్నం ఒంటిగంట వరకే పశు వైద్య సేవలు నిర్వహిస్తున్న సిబ్బంది



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని పట్టణం చుట్టు పక్క గ్రామాలకు సేవలందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పశు వైద్యశాల అధికారులు, సిబ్బంది అందించే సేవలు ఈ విధంగా ఉన్నాయి. పశు వైద్యశాల సిబ్బంది నిర్వహణ పట్ల ప్రజలు తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోగాల బారిన పడి వైద్యం కోసం తీసుకొచ్చిన జంతువులకు సిబ్బంది సరైన మందులు లేవు. చికిత్సను అందించే పరిస్థితి లేదు. ప్రజలు కట్టే పన్నులతో వేల జీతాలు తీసుకుంటూ వృత్తి ధర్మాన్ని సరిగ్గా నిర్వర్తించడం లేదు. ఆఫీస్ సమయ వేళలు 10:00 గంటల నుండి 4:00 గంటల వరకు ఉంటుంది. కానీ పశు వైద్యశాల సిబ్బంది ఎలాంటి సమయపాలన పాటించడం లేదు. మధ్యాహ్నం 2:00 గంటల లోపే కార్యాలయానికి తాళాలు వేసుకొని వెళ్లిపోవడం జరుగుతుంది. కనీసం ఆఫీస్ సమయం ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉండడం లేదు. ఈ విధమైన పశు వైద్యశాల నిర్వహణ పట్ల పాడి పశువుల రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పశు వైద్యశాల ఇలాంటి నిర్లక్ష్యపు బాధ్యత రాహిత్య చర్యల పట్ల పశువైద్య శాఖ పై స్థాయి అధికారులు స్పందించి పాడి పశువులకు, జంతువులకు మెరుగైన వైద్య సేవలు అందించే కార్యాచరణ చేయాలని ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు..

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలని..
ఢిల్లీలో కే.సీ. వేణుగోపాల్‌కు వినతి..

సీఎం రేవంత్ రెడ్డి,వేం నరేందర్‌రెడ్డిలపై పూర్తి విశ్వాసం..
కాంగ్రెస్ సీనియర్ నేత..డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం వస్తే పేదలకు ఎక్కువ సేవ చేయాలనే ఆలోచనతో కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ పెరుమాండ్ల రామ కృష్ణ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు.ఈ క్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి సచిన్ సావంత్‌ను ఆయన కలిసి తన అభ్యర్థనను తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో తన ప్రస్థానం, విద్యార్థి దశ ఎన్ ఎస్ యు ఐ నుండి పార్టీ కోసం చేసిన సేవలు, ఎస్సీ ఎస్టీ బీసీ వివిధ ప్రజాసంఘాలు విలేకరుల సమావేశాల ద్వారా రామకృష్ణ కు ఎంఎల్సీ విజ్ఞప్తులను, రాజకీయ అనుభవంతో కూడిన బయోడేటాను కేసీ వేణు గోపాల్‌కు అందజేశారు.

కాంగ్రెస్ అధిష్టానంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులను నాయకత్వం తప్పకుండా గుర్తిస్తుందన్న విశ్వాసం ఉందని కాంగ్రెస్ నేత డాక్టర్ పెరుమాశీళ్ల రామకృష్ణ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి పై తనకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. పార్టీ కోసం చేసిన సేవలను, తన రాజకీయ ప్రస్థానాన్ని పరిగణనలోకి తీసుకుని గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.పార్టీ సేవలకు గుర్తింపు దక్కుతుం దనే ఆశ.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజలకు మరింత చేరువగా ఉ ండేందుకు నిరంతరం కృషి చేస్తున్న నాయకులకు తగిన గుర్తింపు గుర్తింపు ఇస్తుందనే తన ఆకాంక్ష అని రామకృష్ణ పేర్కొన్నారు. పదవులు బాధ్యతతో కూడినవని, అవకాశం లభిస్తే ప్రజాసేవకు మరింత విస్తృతంగా కృషి చేయవచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు సముచిత ప్రాధాన్యం కల్పిం చడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు.గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి సంబంధించి పార్టీ ముఖ్య నేతలను కలిసి తన అభ్యర్థనను వివరించిన నేపథ్యంలో,అధిష్టానం నిర్ణయంపై రామకృష్ణ ఆశలు పెట్టుకున్నారు. తన రాజకీయ అనుభవం, పార్టీకి అందించిన సేవలకు గుర్తింపుగా ఎమ్మెల్సీ అవకాశం లభిస్తుందనే నమ్మకంతో ఉన్నారు.

దేవస్థానాల అభివృద్ధికి నూతన
పాలకవర్గాలు కృషి చేయాలి..

పలు దేవాలయాల చైర్మన్లు, డైరెక్టర్లకు ఘన సత్కారం : సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని పట్టణంలోని పలు దేవస్థానాలకు నూతనంగా చైర్మన్లుగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వారిని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గౌతమేశ్వర దేవస్థానం చైర్మన్ గుండా రాజు, మహాలక్ష్మి ఆలయ చైర్మన్ కనుకుంట్ల బాపు, రేణుక ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ తాటి బాలయ్య, శ్రీ లక్ష్మీనారాయణ టెంపుల్ చైర్మన్ వంగల తిరుమలేష్ ల ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఆయా దేవస్థానాల నూతన పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లను కూడా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ల సహకారంతో దేవస్థానాల అభివృద్ధికి నూతన పాలకవర్గాలు సమష్టిగా కృషి చేయాలని అన్నారు. ఆలయాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా



పాలకవర్గాలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. దేవస్థానాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని కొత్త శ్రీనివాస్ తెలిపారు.

జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా
శ్రీమతి నారోజు ప్రసూనాంబ బాధ్యతల స్వీకరణ

(ఎస్‌వి రమణ, ప్రత్యక్ష సాక్షి, జగిత్యాల)

జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా ఎన్. ప్రసూనాంబ ఈరోజు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆమెను అదన పు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమించారు. గతంలో ఆమె తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) కార్యాలయంలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహించారు. అక్కడి నుంచి బదిలీ పై జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్‌గా నియమితులై నేడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కే.వై. ప్రసాద్ కలెక్టరేట్ ఏవో కిషన్ మరియు కలెక్టరేట్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.



నవంబర్ 6న నరకాసుర వధ..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

దీపావళి పండుగ సందర్భంగా నవంబర్ 6 వ తారీఖున ఉర్సు గుట్ట కూడా మైదానంలోసాయంత్రం జరుగు నరకాసుర వధ ఉత్సవములు అతి వైభవంగా నిర్వహించుటకు వరంగల్ తూర్పు నియోజకవర్గ శాసన సభ్యురాలు కొండా సురేఖ మురళీధర్ రావు గార్ల సహకారం తీసుకుంటామని నరకాసురవ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల రవి అన్నారు బుధవారం రోజున ఉర్సు ప్రతాప్ నగర్ లో జరిగిన కార్యవర్గ సమావేశానికి అధ్యక్షులు మరుపల్ల రవి అధ్యక్షత వహించి మాట్లాడినారు అధ్యక్షులు మరుపల్ల రవి మాట్లాడుతూ నరకాసురవద ఉత్సవములు నిర్వహించాలంటే ప్రభుత్వ సహకారం ఎంతైనా అవసరమని తగు ఏర్పాట్లకుస్థానిక శాసన సభ్యురాలు కొండ సురేఖ మురళీధర్ రావు కూడా చైర్మన్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్లు సత్య శారద చాహత్ వాజ్పాయ్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేత వరంగల్ మహా నగర-పాలక సంస్థ కమిషనర్ వెంకన్న ల దృష్టికి తీసుకువస్తామని ఆయన అన్నారు ఆర్థిక వనరులు సమకూరక ఎంతో ఇబ్బందులు పడుతున్నామని మేము నిర్వహించిన నరకాసుర వద ఉత్సవాలకు స్వచ్ఛందంగా దాతలు ముందుకు రావాలని ఆయన కోరినారు..

గత సంవత్సరం 29 వేల రూపాయల లోటుబడ్జెట్ ఉందని ఆయన అన్నారు నరకాసుర వద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దీపావళి పరపతి సంఘం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నామని ఆయన తెలిపినారు ఈ సమావేశంలో నరకాసురవద ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి కోశాధికారి మరుపల్ల గౌతమ్ ఉపాధ్యక్షులు దూడే బాల కొమురెల్లి సహాయ కార్యదర్శులు వనం కుమార్ ఆవునురి రామన్న శెట్టి మోహన్ కార్యనిర్వహక కార్యదర్శులు తవుటం నరసింహ కాటం సతీష్ ఆర్గనైజర్స్ కుండె రాజు ఆవునూరు ఐలేశం కార్యవర్గ సభ్యులు పోలం రంజిత్ కుండే సదానందం గౌడ కోటేశ్వర్లు ఉన్నారు.

మెట్‌పల్లిలో హెచ్ఎన్‌డీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షిహోమెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ హెచ్ఎన్‌డీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారుహోహోమెట్‌పల్లి పట్టణంలోని ఏడో వార్డు కౌన్సిలర్‌హోహోబీజేపీ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ కొబ్బరికాయ కొట్టి అన్నప్రసాదాన్ని ప్రారంభించారు ధర్మపురి స్వరూప మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం దేవతా రూపం హిందూ ధర్మంలో అన్నపూర్ణేశ్వరి దేవిని ఆహార ప్రదాతగా పూజిస్తారు హిందూ సంప్రదాయంలో అన్నదానంను మహాదానం గా భావిస్తారు ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం అత్యున్నతమైన పుణ్య కార్యం అన్నారు కార్యక్రమంలో హనుమాన్ నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోహినూర్ సీడ్ కంపెనీ ఆధ్వర్యంలో పత్తి రైతులకు అవగాహన

ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామంలో కోహినూర్ సీడ్ ఫిలిప్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పత్తి రైతులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పత్తి సాగు విధానాలు, అధిక దిగుబడులు సాధించే మెళకువలు, పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్ ఉప్పు లక్ష్మి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఉప్పు తిరుపతికి చెందిన పత్తి చేనులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోహినూర్ సీడ్ కంపెనీ తెలంగాణ ప్రతినిధి దేవరబోయిన కిషన్ రైతులకు పత్తి సాగులో పాటించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెరుగైన దిగుబడుల సాధనకు అవసరమైన



సూచనలు, సలహాలను వివరించారు. పత్తి రైతులు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన పెంపొందించుకొని, నాణ్యమైన దిగుబడులు సాధించే దిశగా ముందుకు సాగాలని సూచించారు.

బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ సమావేశం..



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం శివానగర్ ఆవరణలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుంచు మాధవ్ గారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది, ఈ సమావేశంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 18 అక్టోబర్ ఆదివారం సాయంత్రం మహిళలు బతుకమ్మ పండుగను ఉత్సాహంగా జరుపుకొనుటకు మరియు నీటి కొలను ఏర్పాటు చేసి బతుకమ్మలను జలప్రవేశానికి ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగినది అలాగే 20 అక్టోబర్ మంగళవారం దసరా సందర్భంగా శమీ పూజ మరియు ఆయుధపూజ, కూష్మాండబలి పూజను చేయుటకు శివానగర్ లోని రామాలయం నుండి జమ్మిని మరియు ఖడ్గాన్ని మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొని వచ్చి శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం లో నిర్వహించుటకు ఆలయ కమిటీ నిర్ణయం తీసుకున్నది ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి దామెరగిద్ద ప్రభాకర్, కోశాధికారి మెరుగు అశోక్,ఉపాధ్యక్షులు బైరి శ్యాంసుందర్, సుంచు కేశవ్ కార్యనిర్వాహన కార్యదర్శిలు రాసకచ్చుల రమేష్, దండు సమ్మయ్య, గూడూరు మధుసూదన్, కార్యవర్గ సభ్యులు సుంచు భాగ్యమ్మ, బండారు జ్యోతి, బైరి ప్రభాకర్, దుండె జోగేందర్, సజ్జనం శ్యామ్, గడ్డం రవి హాజరైనారు.

జంతర్ మంతర్ ఆంక్షలు మోదీ నిరంకుశత్వానికి నిదర్శనం

జంతర్ మంతర్ వెంటనే పునరుద్ధరించాలి

4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ సమస్యలను శాంతియుతంగా వ్యక్తపరిచేందుకు నిరసనలు తెలిపే హక్కు ఉందని 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు అన్నారు. ఢిల్లీలో ప్రజాస్వామ్య నిరసనలకు వేదికగా ఉన్న జంతర్ మంతర్ పై అంక్షలు విధించడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని విమర్శించారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుత నిరసనలు చేపట్టడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని వారు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని పున:సమీక్షించి, జంతర్ మంతర్ లో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.







శ్రీశ్రీ శ్రీలక్ష్మి కనకదుర్గ మండలి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా కుంకుమ పూజ..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి





మందమర్రి పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రెండవ జూన్ లో ప్రతిష్టించిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ కనకదుర్గ మండలి ఆధ్వర్యంలో బుధవారం భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో భాగంగా అమ్మవారికి కుంకుమార్చన చేసి, లోకకల్యాణం, ప్రజలు సుఖసంతోషాలు,శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.పూజా కార్యక్రమంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మేడారం ఆయుష్మాన్ ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్..



పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మేడారం ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రమును సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ బుధవారం జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా ఉపకేంద్రంలోని గర్భవతులకు పిల్లలకు అందిస్తున్న వ్యాక్సిన్ ల గురించి సమీక్ష చేయడం జరిగినది.ఈ సందర్భంగా నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త ఈ క్రింది నియమాలను తప్పనిసరిగా పాటించాలి ప్రతి వ్యాక్సినేషన్ సెషన్కు ముందు ఆశా కార్యకర్తల దగ్గర నుండి డ్యూ లిస్టును దగ్గర ఉంచుకొని వారందరికీ ముందస్తుగా తెలియజేయాలి. అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ వివరములను ఇచ్చే పద్ధతులు మళ్లీ ఎప్పుడు ఇవ్వాలి అని విషయాలను తెలియజేయాలి కోల్డ్ చైన్స్ సిస్టంను పాటించాలి వ్యాక్సిన్ ఇచ్చేటప్పుడు పిల్లలకు తల్లులకు సరైన రీతిలో కూర్చోబెట్టి వాక్సినేషన్ ఇవ్వాలి అదే విధంగా వ్యాక్సిన్ తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేయాలి. రోజువారీగా యూవిన్ హోటల్లో నమోదు చేయాలి అదేవిధంగా అంగన్వాడి ఆశ కార్యకర్తల సమన్వయంతో 100% టీకాలు పూర్తి చేయాలని ఆదేశించినారు..

వ్యాక్సిన్ కేంద్రానికి వచ్చే పిల్లలు తల్లులను సమన్వయంతో వచ్చిన వారందరికీ టీకాలు వేసే విధంగా చర్యలు చేపట్టాలి వారితో అందుబాటులో ఉన్న వ్యాక్సిన్లను తెలియజేసి ఇవ్వాలి. ఎలాంటి సమస్యలున్న వైద్యాధికారికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కు తెలియజేయాలి. ఈ నియమాలను అన్ని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రాథమిక కేంద్రాలలో పాటించాలని ఆదేశించినారు అదేవిధంగా జిల్లాలో అన్ని వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నవి వ్యాక్సినేషన్ తో పాటు జ్వరాలు అసంక్రమణ వ్యాధులు మాతా శిశు సంరక్షణ పైన అవగాహన కలిగించాలి.స్థానిక ఉపకేంద్రము ఆరోగ్య కార్యకర్త స్వచ్ఛభారత్ లో పాల్గొని ఉపకేంద్రమును శుభ్రతగా ఉంచాలని అదేవిధంగా వాక్సినేషన్ ల గురించి తెలుసుకోవాలని ప్రజలతో సమన్వయంగా ఉండాలని ఎలాంటి కంప్లైంట్స్ లేకుండా డ్యూటీలు చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ప్రమీల, ఆశా కార్యకర్త శంకరమ్మ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సుప్రవైజర్లు విజయ,బృందం, పాల్గొన్నారు.

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి..

వరంగల్ పోలీస్ కమిషనర్.. శ్వేత ఐపీఎస్





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన నేరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, సాక్ష్యాధారాల సేకరణ, కోర్టు కేసుల ప్రగతి తదితర అంశాలపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాల యంలో డీసీపీలు, ఏసీపీలు మరియు సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులపై సమగ్రంగా సమీక్ష నిర్వహిం చారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను గుర్తించి, వాటి దర్యాప్తు ఏ దశలో ఉందనే అంశంపై సంబందించిన అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

ప్రధానంగా పెండింగ్ కేసుల్లో నిందితుల అరెస్టు, నిందితులు పరారీలో ఉన్నట్లయితే వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ త్వరితగతిన అరెస్టు చేయాలని.కేసుల దర్యాప్తు నాణ్యతతో పాటు వేగవం తంగా పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. దర్యాప్తులో జాప్యం కారణంగా కేసులు పెండింగ్‌లో ఉండకుండా, ప్రతి కేసుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని దర్యాప్తును, అవసరమైన చోట సాంకేతికతను ఉపయోగిం చుకుంటూ ముందుకు తీసుకెళ్లాలని.ముఖ్యంగా మహిళలు, చిన్నారులపై నేరాలు, ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలకు సంబం ధించిన కేసులు, తీవ్రమైన నేరాలు తదితర కేసుల దర్యాప్తు పురోగతితో పాటు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందే విధంగా కేసుల దర్యాప్తును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా మరియు చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, నేరాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులను అదేశించడం జరిగింది.రానున్న బతుకమ్మ దసరా పండుగలను పురస్కరించుకొని ప్రతి పోలీస్ స్టేషన్ అధికారి వారి పరిధిలో ప్రశాంతంగా పండుగలు నిర్వహించుకునే విధంగా తగు చర్యలు తీసుకోవడంతో పాటు, శాంతి భద్రతలకు ఎలాంటి సమస్య రాకుండా ముందస్తు చర్యలతో పాటు ముమ్మర పెట్రోలింగ్ చేపట్టాలని అధికారులను అదేశించడం జరిగింది.

ఈ నేర సమీక్షా సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, అదనపు డీసీపీ లు రాయల ప్రభాకర్ రావు, హన్మకొండ ఎ సి పి నరసింహారావు, కాజీపేట ఎ సి పి ప్రశాంత్ రెడ్డి, పలువురు సి ఐ లు, ఎస్సై లు, ఐటీ కోర్ అధికారులు పాల్గొన్నారు.



గోదావరిఖని కార్మిక సింహ గర్జన భారీ బహిరంగ సభకు మంథని బిఆర్ ఎస్ నాయకులు

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బుధవారం మంథని ప్రధాన అంబేద్కర్ చౌక్ నుంచి రామగుండం పారిశ్రామిక ప్రాంతం గోదావరిఖనిలో జరిగే సింహ గర్జన భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గట్టయ్య మాజీ కౌన్సిలర్ బోయిన్ పేట సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు పీక మల్లేష్,పిల్లి సత్తయ్య, పుప్పాల తిరుపతి, మైనార్టీ నాయకులు జావిద్, ఇర్ఫాన్ ఆసిఫ్, పట్టణ మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

బతుకమ్మ గ్రూప్ పాటల పోటీలు

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరంలోని రంగసాయిపేట లో గల స్థానిక కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పోటీల కార్యక్రమానికి గురువారం రోజున జనతా పరపతి సంఘం ఆవరణలో ఏర్పాటు చేయనని బతుకమ్మ గ్రూప్ పాటల పోటీలు గురువారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతాయని కాకతీయ సేవా సమితి అధ్యక్షులు మండల నరసింహ రాములు తెలిపారు. ఈ పోటీలలో ప్రతి గ్రూప్ పదిమంది ఉండాలని తమ గ్రూప్ టీం పేర్లను ఐదు గంటల లోపు 9866565242 నెంబర్ కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని తెలిపారు

3లో

పిల్లల తలివికి కాలుష్యం కాటు



థ్రాంబెక్టమీతో.. స్ట్రోక్‌కు చెక్

పక్షవాతం (స్ట్రోక్) చికిత్సను 2014వ సంవత్సరం కొత్తపుంతలు తొక్కించింది. ఆ ఏడాది అధునాతనమైన చికిత్సా పద్ధతి అందుబాటులోకి వచ్చింది. అదే.. థ్రాంబెక్టమీ. జనరల్ అనెస్తీషియా అవసరం లేని సర్జరీ ఇది. కేవలం లోకల్ అనెస్తీషియాతో స్ట్రోక్ వచ్చిన 24 గంటల్లోగా థ్రాంబెక్టమీ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. పక్షవాతంతో పోలిస్తే గుండెపోటు నుంచి బయటపడటం చాలా సులువు. గుండె ఎక్కడ ఉంటుందో గుండెపోటు లక్షణాలు కూడా అక్కడే ఉంటాయి. కానీ మెదడులో సమస్య వల్ల తలెత్తే పక్షవాతం లక్షణాలు ఏ కాళ్లూ చేతుల్లోనో కనిపిస్తాయి. అందుకే దీన్ని తొందరగా గుర్తించలేకపోతారు. అంతేకాదు.. గుండెపోటుకు ఒక్క ఈసీజీ చూసి చికిత్సకు సిద్ధం కావొచ్చు. పక్షవాతానికి మాత్రం సీటీ ఆంజియోగ్రామ్, సీటీ స్కాన్ లేదా ఎంఆర్ఐ ఆంజియోగ్రామ్, ఎంఆర్ఐ స్కాన్లు చేస్తారు. వీటిద్వారా వచ్చింది ఏ రకమైన పక్షవాతమో తెలియడం మాత్రమే కాకుండా, నాడీ కణజాలం ఎంతమేరకు ప్రభావితం అయ్యిందనే విషయం కూడా నిర్ధారణ అవుతుంది. ఇలా వైద్యులు సమస్యను పూర్తిగా గుర్తించి, తగిన చికిత్స చేస్తారు.

శరీరంలో కణాలన్నీ ఆరోగ్యంగా ఉండాలంటే కణ కణానికీ నిరంతరం రక్తం సరఫరా కావాలి. మెదడులోని కణాలు కూడా అంతే. ఏ కారణం చేతనైనా మెదడుకు తగినంత రక్తం అందకపోతే ఆయా కణాలు దెబ్బతిని చనిపోతాయి. ఇలా రక్తం అందకపోవడానికి ప్రధానంగా రెండు రకాల కారణాలున్నాయి. మొదటిది ఇస్కిమిక్ స్ట్రోక్. అంటే%% మెదడుకు మొత్తం నాలుగు రక్తనాళాలు వెళ్తాయి. ఇందులో రెండు రక్తనాళాలు మెదడు ఎడమవైపుకి, రెండు కుడివైపుకి వెళ్తాయి. వీటిలో ఎక్కడైనా రక్తం గడ్డకడితే అది రక్త ప్రసరణకు ఆటంకం కలిగిస్తుంది. దాంతో మెదడుకు రక్తసరఫరా సరిగా జరగక పక్షవాతం వస్తుంది. దాదాపు 80 శాతం స్ట్రోక్ కేసులకు ఇదే కారణం. ఇక రెండో రకం హెమరేజిక్ స్ట్రోక్. ఈ రకం దానిలో రక్తనాళాల్లో ఏదైనా చిట్లిపోయి, రక్తం బయటికి రావడంతో మెదడులో కణాలు దెబ్బతింటాయి. ఇలాంటప్పుడు వచ్చే పక్షవాతం ఇది. దాదాపు 20 శాతం పక్షవాతం కేసులకు కారణం హెమరేజిక్ స్ట్రోక్.

ఎందుకు వస్తుంది?: పక్షవాతం రావడానికి ప్రధాన కారణం అధిక రక్తపోటు. మధుమేహం కూడా కారణమవుతుంది. బీపీ, మధుమేహం ఇంతకుముందైతే అరవయ్యేండ్ల వయసులో కనిపించేవి. కానీ ఇప్పుడు ముప్పైల్లోనే దాపురిస్తున్నాయి. అందుకే ఈ వయసు వాళ్లలో కూడా పక్షవాతం కనిపిస్తున్నది. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకుండా జంక్‌ఫుడ్‌కు తినడం, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్‌కు ఇప్పటి యువత అలవాటు పడుతున్నది. ఇవన్నీ కూడా పక్షవాతానికి కారణమయ్యేవే. మరో ముఖ్య కారణం అధిక ఒత్తిడి. కార్పొరేట్ ఉద్యోగాలు పెరిగిన తర్వాత చిన్న వయసులోనే అధిక ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దాంతో నలభై ఏండ్లు దాటకుండానే పక్షవాతానికి గురవుతున్నారు. ఇలాంటి జీవనశైలి కారణాలతోపాటు జన్యుపరమైన అంశాలు కూడా పక్షవాతం రావడానికి దోహదపడతాయి.

పక్షవాతానికి మరో కారణం డైసెక్షన్. దీనిలో రక్తనాళంలోని రెండు పొరలు విచ్చుకుంటాయి. సాధారణంగా రక్తనాళంలో 3 పొరలు ఉంటాయి. వీటిలో మొదటి రెండు పొరలు తెరుచుకుని అందులోకి రక్తం వెళ్తుంది. దానివల్ల పక్షవాతం వస్తుంది. ఎక్కువగా మసాజ్ చేయించుకోవడం, లాంగ్ డ్రైవ్ చేయడం, డ్రైవ్ చేస్తూ మెడ వెనక్కి తిప్పడం వల్ల రక్తనాళాలు మెలితిరిగిపోయి ఇలాంటి సమస్య రావొచ్చు. చిన్నారుల్లో గుండెజబ్బుల వల్ల పక్షవాతం వచ్చే అవకాశాలు ఎక్కువ. ఆ తర్వాత సికిల్‌సెల్ ఎనీమియా, మోయా-మోయా అనే వ్యాధి (దీనిలో రక్తనాళాలు సన్నగా అవుతాయి) లాంటివి చిన్నపిల్లల్లో పక్షవాతానికి కారణమవుతాయి.

ఏం జరుగుతుంది?: మెదడులో నాడీ కణజాలానికి రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడినప్పుడు ఆ కణాలకు పోషకాలు, ఆక్సిజన్ అందక అక్కడి కణాలు నశిస్తాయి. ఇలాంటప్పుడు ఏ నాడీ కణజాలం మన శరీరంలో ఏ పనిని నిర్వర్తిస్తుందో%% ఆ కణజాలం దెబ్బతినడం వల్ల ఆయా పనులు చేయలేకపోతాం. ఉదాహరణకు కాలు, చెయ్యి కదలికలను నియంత్రించే నాడీ కణజాలానికి రక్తం అందక అది చచ్చుబడిపోతే ఇక కాలు, చెయ్యి కదిలించలేం. మాటకు సంబంధించిన నాడీ కణజాలం దెబ్బతింటే మాట పడిపోవడం, సరిగ్గా మాట్లాడలేకపోవడం లాంటి సమస్యలు వస్తాయి.

సమయం.. అత్యంత కీలకం!: నాడీకణాలు ఒకసారి చచ్చిపోతే ఇక కొత్త నాడీకణాలు ఏర్పడవు. కాబట్టి అవి నశించిపోకుండా చూసుకోవాలి. పక్షవాతం వచ్చినప్పుడు రక్త సరఫరా ఆగిపోయిన చోట ఉన్న కొన్ని కణాలు వెంటనే దెబ్బతింటాయి. నిమిష నిమిషానికీ ఇలా దెబ్బతినే కణాల సంఖ్య పెరుగుతూ పోతుంది. ఒక నిమిషానికి ఏడు వందల కోట్ల (7 బిలియన్ల) న్యూరాన్లు చనిపోతాయి. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు ప్రతీ నిమిషం కీలకమైనదే. బ్లాక్ దగ్గర ఉన్న కణాల చుట్టూ కొంతమేర ఉండే కణజాలాన్ని పెనెంబ్రా అంటారు. దీన్ని రిస్క్‌లో ఉన్న కణజాలంగా పరిగణిస్తారు. ఈ కణజాలం ఎంత ఎక్కువ భాగం డ్యామేజి అయితే అంత ఎక్కువ నష్టం ఉంటుంది. సమయం మించిపోతున్న కొద్దీ ఫలితం వేరుగా ఉంటుంది. రిస్క్ కణజాలం మొత్తం డ్యామేజీ అయ్యిందంటే ఇక ఏ చికిత్సా అందించలేం. అందుకే పక్షవాతం వచ్చినప్పుడు రోగిని ఎంత తొందరగా హాస్పిటల్‌లో చేరిస్తే అంత మంచిది.

మొబైల్ స్ట్రోక్ యూనిట్స్: చాలా దేశాల్లో పక్షవాతానికి త్వరగా చికిత్స అందించడానికి ప్రత్యేకమైన అంబులెన్స్ యూనిట్లు ఉంటాయి. వీటిని మొబైల్ స్ట్రోక్ యూనిట్స్ అంటారు. ఈ అంబులెన్స్‌లోనే సీటీ స్కాన్, డాక్టర్, నర్సు అందరూ ఉంటారు. రోగి దగ్గరికి వెళ్లగానే అదే అంబులెన్సులో సీటీ స్కాన్ చేసి, అక్కడే ఇంజెక్షన్ ఇస్తారు. ఇలాంటి యూనిట్లను హైదరాబాద్‌లో కూడా ప్రారంభించే ఆలోచన ఉంది. అయితే మన దగ్గరి మొబైల్ స్ట్రోక్ యూనిట్లో సీటీ స్కాన్‌ను ఉంచలేం. అందువల్ల రోగిని సీటీ స్కాన్ చేయించుకోమని, ఆ రిపోర్ట్స్ వాట్సాప్‌లో పంపించమని వైద్యులు సూచిస్తారు. ఈలోపు అంబులెన్స్ పేషెంట్ దగ్గరికి చేరుకుంటుంది. అక్కడే వెంటనే ఇంజెక్షన్ చేసి రోగిని హాస్పిటల్‌కు తరలిస్తారు. పైగా రోగి హాస్పిటల్ దాకా వచ్చే సమయం మిగిలిపోతుంది కూడా!

ఎలా గుర్తించాలి?: మాటలో తేడా రావడం, నత్తి, సరిగ్గా మాట్లాడలేకపోవడం, విన్నది అర్థం చేసుకోలేకపోవడం, మూతి పక్కకు వెళ్లిపోవడం (ఫేషియల్ పెరాలిసిస్), ఒకవైపు చెయ్యి, కాలు బలహీనం కావడం, ఒక కాలు లేదా ఒక చెయ్యి బలహీనం కావడం, నడిస్తే అడుగులు తడబడటం, మనుషులు ఒక్కరే ఇద్దరుగా కనిపించడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సీటీ స్కాన్ చేయించాలి. పక్షవాతం నిర్ధారణ జరిగితే చికిత్స మొదలుపెట్టాలి.

చికిత్సతో బాగవుతుందా?: పక్షవాతానికి ఒకప్పుడు చికిత్స లేదు. కానీ గత 15 20 ఏండ్లుగా మంచి చికిత్స అందుబాటులో ఉన్నది. లక్షణాలు కనిపించిన మొదటి నాలుగున్నర గంటలలోగా హాస్పిటల్‌లో చేరాలి. వెంటనే తగిన చికిత్స తీసుకుంటే శరీరంలో ఎలాంటి అవకరాలు ఏర్పడకుండా ఉంటాయి. రోగిని హాస్పిటల్‌లో చేర్చగానే వైద్యులు సీటీ స్కాన్ చేస్తారు. ఇందులో రక్తనాళం చిట్లి రక్తస్రావం కావడం వల్ల పక్షవాతం వచ్చిందా, లేదా బ్లాక్ వల్ల వచ్చిందా అనేది తెలుస్తుంది. రక్తస్రావం వల్ల కాకుండా బ్లాక్ వల్ల వచ్చిన ఇస్కిమిక్ స్ట్రోక్ అయితే వెంటనే క్లాట్ కరగడానికి ఒక ఇంజెక్షన్ ఇస్తారు. ఇది టిష్యూ ప్లాస్మోజెన్ యాక్టివేటర్ (టిపిఎ)లేదా టెనెక్టిప్లేస్ ఇంజెక్షన్.ఇలా ఇంజెక్షన్ ఇవ్వడాన్ని థ్రాంబోలైటిక్ థెరపీ అంటారు. ఈ ఇంజెక్షన్ వల్ల రక్త సరఫరాకు ఆటంకంగా ఉన్న గడ్డ కరిగిపోయి రక్తనాళం తెరుచుకుం టుంది. దాంతో రక్త సరఫరా సాఫీగా జరుగుతుంది. ఫలితంగా కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న నాడీ కణాలకు ఆక్సిజన్ అంది, అవి మెరుగుపడతాయి. ఇంజెక్షన్ ఇచ్చినప్పటికీ రక్తనాళంలో గడ్డ కరగకుండా రక్తనాళం తెరుచుకోకపోతే, మెకానికల్ థ్రాంబెక్టమీ చేస్తారు. అంటే ఎండోవాస్కులర్ థెరపీ ద్వారా కేథటర్ పంపి, క్లాట్ తీసేస్తారు. ఇది 6 గంటలలోపు చేయాలి. కొందరిలో 24 గంటల లోపు కూడా చేయవచ్చు.

ఫిజియోథెరపీ అవసరమే: పక్షవాతం నుంచి కోలుకోవడానికి ఫిజియోథెరపీ అత్యంత ముఖ్యమైన చికిత్స. ఫిజియోథెరపీలో స్ట్రెంథెనింగ్ వ్యాయామాలు చేయిస్తారు. కండరాల్లో స్టిఫ్‌నెస్ పోవడానికి ఇంజెక్షన్లు ఇస్తారు. వాకింగ్ చేయిస్తారు. ఇలాంటి వాటివల్ల పక్షవాతానికి గురైన అవయవాలు తిరిగి శక్తి పుంజుకుంటాయి. వాటి పనితీరు మెరుగుపడుతుంది. థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్లు జిల్లా స్థాయిలో అందుబాటులో ఉంటే చికిత్స అక్కడికక్కడే వెంటనే ఇవ్వొచ్చు. అలా హైదరాబాద్ వరకూ వచ్చే టైం మిగులుతుంది. రోగి కోలుకునే అవకాశాలు పెరుగుతాయి.

సర్జరీ ఏంటి?: సాధారణంగా పక్షవాతం (స్ట్రోక్) వస్తే ప్రతి పదిమందిలో నలుగురికి ఇంజెక్షన్ అవసరమైతే, ఇద్దరికి సర్జరీ అవసరం అవుతుంది. అయితే, సర్జరీ అనగానే ఇదేదో పెద్ద కోతపెట్టి చేసే ఆపరేషన్ అని భయపడనక్కర్లేదు. కాలి రక్తనాళం ద్వారా కేథటర్ గుండా స్టెంట్ రిట్రీవర్ అనే పరికరాన్ని క్లాట్ దగ్గరికి పంపించి, దాన్ని తొలగిస్తారు. దీన్ని థ్రాంబెక్టమీ అంటారు. రోగి తొడ భాగంలో చిన్న కోత పెట్టి ఆప్టిక్ ఫైబర్ కేబుల్‌ను రక్తనాళం గుండా మెదడులో మూసుకుపోయిన రక్తనాళంలోకి పంపిస్తారు. తర్వాత సున్నితమైన గొడుగు లాంటి స్టెంట్ రిట్రీవర్‌ను కేథటర్ గుండా పంపిస్తారు. మెదడు రక్తనాళంలో పూడిక ఉన్న చోట స్టెంట్ రిట్రీవర్ గొడుగు లాగా తెరుచుకుని అక్కడ అడ్డంగా ఉన్న గడ్డను తనలోకి లాగేసుకుంటుంది. అప్పుడు దాన్ని బయటికి లాగేస్తారు. రక్తనాళంలో ఏర్పడ్డ గడ్డ తొలగిపోవడంతో రక్త ప్రసరణ సాఫీగా కొనసాగుతుంది.

సర్జరీ.. ఎప్పుడు?: రక్తనాళంలో చిన్న చిన్న గడ్డలు లేదా క్లాట్స్ ఏర్పడినప్పుడు చేతికి ఇంజెక్షన్ ఇస్తే అవి కరిగిపోతాయి. కానీ రక్తనాళంలో ఏర్పడే పెద్ద పెద్ద క్లాట్స్‌ను కరిగించాలంటే ఈ థ్రాంబోలైటిక్ థెరపీ ఇంజెక్షన్‌తోపాటు సర్జరీ కూడా అవసరం అవుతుంది. పక్షవాతం వచ్చిన నాలుగున్నర గంటల తర్వాత హాస్పిటల్‌కు తీసుకువచ్చినా సర్జరీ తప్పనిసరి. ఇంజెక్షన్ ఇవ్వలేని పరిస్థితులు ఉన్నవాళ్లకు కూడా సర్జరీ అవసరం ఏర్పడుతుంది. అంటే థ్రాంబోలైటిక్ ఏజెంట్స్ లాంటి మందులు తీసుకున్నవాళ్లు, అంతకు ముందు నెలలోపు సర్జరీ అయినవాళ్లు, ఇటీవలే స్ట్రోక్ వచ్చినవాళ్లకు థ్రాంబోలైటిక్ థెరపీ చేయలేం. ఇలాంటివాళ్లకు థ్రాంబెక్టమీ సర్జరీ చేస్తారు.సాధారణంగా స్ట్రోక్ వచ్చిన నాలుగున్నర గంటల్లోగా థ్రాంబోలైటిక్ థెరపీ తీసుకోవాలి. ఏ కారణం చేతనైనా హాస్పిటల్‌కు రావడం ఆలస్యం అయినవాళ్లకు ఈ థ్రాంబెక్టమీ మరో దారి చూపిస్తుంది. ఈ సర్జరీని పక్షవాతం వచ్చిన 24 గంటల్లోగా చేయవచ్చు. ఒకసారి చేసిన తర్వాత కూడా ఈ సర్జరీని ఎన్నిసార్లయినా చేయొచ్చు. సర్జరీ తర్వాత పక్షవాత రోగుల్లో 5 నుంచి 20 శాతం మందిలో మెదడులో వాపు రావొచ్చు. వారికి ఓపెన్ సర్జరీ అవసరం పడొచ్చు. పక్షవాతంతో ఇక భయం లేదు!: ఎంత చెట్టుకు అంత గాలి.. ఇది ఒకప్పటి సామెత. ఎన్ని చెడ్డ అలవాట్లుంటే అన్ని రోగాలు.. ఇది ఇప్పటి మాట. మారిన ఆహార పద్ధతులు, చిన్న వయసులోనే దుర్వ్యసనాల బారినపడటం.. వెరసి ఎప్పుడో 60 ఏండ్లు దాటాక వచ్చే జబ్బులు ఇప్పుడు పాతికేండ్లకే వచ్చిపడుతున్నాయి. అలాంటి వ్యాధుల సరసన పోటీ పడుతున్న జబ్బుల్లో పక్షవాతం ఒకటి. చిన్నవయసులోనే పక్షవాతం బారినపడుతున్న వాళ్ల సంఖ్య రోజురోజుకూ ఎక్కువవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా మరణాలకు, అంగవికలత్వానికి పక్షవాతం రెండో కారణంగా మారింది. అలాగని పక్షవాతం బారినపడ్డామని కుంగిపోనవసరం లేదు. త్వరగా హాస్పిటల్‌లో చేరితే పక్షవాతం వచ్చినా కూడా ఎప్పట్లా జీవించే వీలుంది. పక్షవాతం లక్షణాలు, చికిత్సల గురించి అవగాహన పెంచుకుని సకాలంలో గుర్తించి, చికిత్స తీసుకోవాలి.

వేసవి సీజన్‌లో పుచ్చకాయలను విడిచిపెట్టకుండా తినాల్సిందే..




వేసవి కాలంలో అందరూ చల్లని పదార్థాలను తింటుంటారు. వేసవి తాపం నుంచి తట్టుకోవాలంటే కచ్చితంగా చలువ చేసే ఆహారాలను తినాలి. వేసవి వచ్చిందంటే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది పుచ్చకాయలు. ఈ సీజన్ లో మనకు ఈ పండ్లు ఎక్కడ చూసినా కనిపిస్తూనే ఉంటాయి. పుచ్చకాయలను చాలా మంది నేరుగా అలాగే తింటారు. కొందరు జ్యూస్, సలాడ్స్ వంటివి తయారు చేసి తీసుకుం టారు. పుచ్చకాయలను మనం ఎలా తిన్నా సరే మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. వేసవి సీజన్‌లో కచ్చితంగా రోజూ పుచ్చకాయలను తినాలి. ఇవి మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. పుచ్చకాయలను తినడం వల్ల అనేక పోషకాలు కూడా లభిస్తాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో తిన్నా చాలు ఎంతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గుతారు..: 00 గ్రాముల పుచ్చకాయలను తింటే కేవలం 16 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు 2 గ్రాములు, కార్బోహైడ్రేట్లు 3.3 గ్రాములు, కొవ్వులు 0.2 గ్రాములు, పీచు 0.6 గ్రాములు, సోడియం 27.3 మిల్లీగ్రాములు, పొటాషియం 160 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ సైతం సమృద్ధిగా లభిస్తాయి. పుచ్చకాయలను తింటే చాలా స్వల్ప మోతాదులో క్యాలరీలు లభిస్తాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి చక్కని ఆహారం అని చెప్పవచ్చు. వీటిని తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఆకలి కూడా వేయదు. దీని వల్ల బరువు తగ్గుతారు. అధిక బరువు ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

గుండె, కిడ్నీల ఆరోగ్యానికి..: పుచ్చకాయల్లో అధికంగా ఉండే పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్తం సాఫీగా ప్రసరణ అయ్యేలా చూస్తుంది. దీంతో బీపీ నియంత్రణ లోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారు పుచ్చకాయలను రోజూ తింటే ఎంతో మేలు పొందవచ్చు. అలాగే మూత్రాశయ సమస్యలు, మూత్రా శయ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీ స్టోన్లు ఉన్నవారు ఈ కాయలను రోజూ తిం టున్నా లేదా వీటిజ్యూస్‌ను తాగుతున్నాఆయా సమస్యలనుంచి బయట పడవచ్చు. కిడ్నీలు క్లీన్ అవుతాయి. కిడ్నీల్లోని వ్యర్థాలు బయటకు పోతాయి. స్టోన్స్ కరిగిపోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. పుచ్చకాయల్లో ఉండే యాటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తా యి. దీంతోకణాలకు నష్టం జరగకుండా నివారించవచ్చు. దీని వల్ల క్యాన్సర్, హార్ట్ ఎటాక్‌వంటి ప్రాణాంతకవ్యాధులురాకుండా అడ్డుకోవచ్చు.

వేసవి తాపం నుంచి ఉపశమనం..: వేసవిలో మన శరీరం సహజంగానే వేడిగా అవుతుంది. శరీరంలో వేడి పెరిగిపోతుంది. డీహైడ్రేషన్ బారిన పడతారు. శరీరంలోని ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. కనుక ఈ సీజన్‌లో తప్పకుండా పుచ్చకాయను రోజూ తినాలి. ఇది శరీరంలోని వేడిని బయటకు పంపుతుంది. శరీరం చల్లగా ఉండేట్లు చూస్తుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ దెబ్బ తగలకుండా సురక్షితంగా ఉండవచ్చు. వేసవిలో బయట తిరిగే వారి చర్మం కమిలిపోయినట్లు ఎర్రగా లేదా నల్లగా మారుతుంది. అలాంటి వారు రోజూ పుచ్చకాయలను తినాలి. దీంతో చర్మం సంరక్షించబడుతుంది. చర్మం రంగు మారకుండా ఉంటుంది. ఇలా పుచ్చకాయలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కాబట్టి వేసవి సీజన్‌లో మరిచిపోకుండా ఈ పండ్లను తినండి.

తరచూ రక్త విరేచనాలు అవుతున్నాయి



మా బాబుకు పద్నాలుగు ఏండ్లు. ఆరు నెలల నుంచి తరచుగా విరేచనాలు అవుతున్నాయి. విరేచనం కొద్దికొద్దిగా అయ్యింది. కొన్నిసార్లు రక్తం కూడా పడింది. డాక్టర్ దగ్గరకు వెళ్తే మందులు ఇచ్చారు. వాటిని వాడినప్పుడు తగ్గడం.. కొన్నాళ్లకు మళ్లీ విరేచనాలు అవ్వడం సాధారణమై పోయింది. ఈ ఆరు నెలల్లో బరువు తగ్గాడు. ఎప్పుడూ నీరసంగా ఉంటున్నాడు. పరిష్కారం ఏంటి?

పిల్లలకు అప్పుడప్పుడూ విరేచనాలు కావడం సాధారణమే. వైరస్ ఇన్ఫెక్షన్ వల్ల అలా జరుగుతుంది. అప్పుడప్పుడూ నీళ్ల విరేచనాలు కూడా అవుతాయి. కొన్నిసార్లు వాంతులతో మొదలవుతాయి. కొన్నిరోజులకు తగ్గుతాయి. తగ్గకపోతే లక్షణాన్ని బటి వైద్యం చేయించాల్సి ఉంటుంది. ఓఆర్ఎస్ నీళ్లు తాగడం, ప్రో బ్యాక్టీరియా పదార్థాలు తినడం వల్ల సాధారణ విరేచనాలు తగ్గుతాయి. కానీ ఆరు నెలల నుంచి పదే పదే విరేచనాలు అవ్వడం, రక్తం పడటం, బరువు తగ్గడం, నీరసంగా ఉండటం మంచి లక్షణాలు కావు. దీనికి ఏదైనా బలమైన కారణం ఉందేమో తెలుసుకోవాలి. ఇన్‌ఫ్లమేటరీ బవల్ సిండ్రోమ్ అనే పేగు సంబంధమైన సమస్యలు ఉంటే ఇలాగే అవుతుంది. దానిని క్రాన్స్ డిసీజ్ అంటారు. ఇది పిల్లలకే కాదు పెద్దలకూ వస్తుంది. పేగుల్లో రియాక్షన్ వల్ల ఇన్‌ఫ్లమేషన్ కలుగుతుంది. ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తం పోవడం వల్ల రక్తహీనత బారినపడతారు. అందువల్ల నీరసంగా ఉంటారు. మీ ఇంట్లో ఇలాంటి లక్షణాలతో ఎవరైనా ఉన్నారా? అన్నది రాయలేదు. బహుశా లేకపోవచ్చేమో! పిల్లల వైద్యులను.. అలాగే గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ని సంప్రదించి తీవ్రమైన, దీర్ఘకాల వ్యాధి కాదని నిర్ధారించుకోవాలి. ఒకవేళ ఇది ఇన్‌ఫ్లమేటరీ బవల్ సిండ్రోమ్ అయితే దానికి చికిత్స ఉంది. ప్రత్యేకమైన మందులు వాడుతూ, కొన్ని ఆహార నియమాలు పాటిస్తే తగ్గుతుంది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పీడియాట్రీషియన్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ని కలవండి.

పిల్లల తెలివికి కాలుష్యం కాటు



పిల్లలు తమ బాల్యం తొలి సంవత్సరాల్లో ఎక్కువ మోతాదులో కాలుష్యానికి గురవుతే మెదడులో ఆలోచన, శరీర నియంత్రణకు సంబంధించిన భాగాలపై తీవ్రమైన ప్రభావం పడుతుందట. ఎన్విరాన్‌మెంట్ ఇంటర్నేషనల్ అనే జర్నల్‌లో ప్రచురితమైన ఓ పరిశోధన ఈ విషయం వెల్లడించింది. వాయు కాలుష్యం పిల్లల మెదడు అభివృద్ధికి ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించింది. స్పెయిన్ దేశానికి చెందిన బార్సెలోనా ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ ఆధ్వర్యంలో ఈ పరిశోధన జరిగింది. పరిశోధన కోసం 3,626 మంది పిల్లల నుంచి సమాచారం సేకరించారు. వీళ్లంతా పార్టిక్యులేట్ మ్యాటర్ 2.5, పార్టిక్యులేట్ మ్యాటర్ 10, నైట్రోజన్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల కాలుష్యం బారినపడిన ప్రాంతాల్లో నివసించేవాళ్లే. పుట్టినప్పటి నుంచి మూడేండ్ల వరకు వాయు కాలుష్యం బారినపడితే శరీర కదలికలు, వినికిడికి సంబంధించిన మెదడు భాగాల్లో నాడుల మధ్య అనుసంధానం తక్కువగా ఉంటుందని ఈ పరిశోధన ఫలితాలు వెల్లడించాయి. అయితే, ఈ ఫలితాలను కచ్చితంగా నిర్ధారించడానికి మరింత అధ్యయనం అవసరమని పరిశోధకులు తెలిపారు.

మంథనిలోని పలు దేవాలయ చైర్మన్ల డైరెక్టర్ల ప్రమాణస్వీకారం మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్





టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో పలు దేవాలయ చైర్మన్ డైరెక్టర్లుగా బుధవారం శ్రీ మహాలక్ష్మి ఆలయ చైర్మన్ గా కనుకుంట్ల బాపు,శ్రీ గౌతమేశ్వర ఆలయ చైర్మన్ గా గుండా రాజు ,శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ తాటి బాలయ్య గౌడ్, శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయ చైర్మన్ గా వంగల తిరుమలేష్, మరియు దేవాలయాల డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ వోడ్నల శ్రీనివాస్, రాష్ట్ర విద్యుత్ నియంత్రణ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, చైర్మన్లు గుండా రాజు, కనుకుట్ల బాపు,వంగల తిరుమలేశ్, డైరెక్టర్ వేల్పుల సామ్రాట్ మాట్లాడుతూ ఈరోజు ప్రమాణ స్వీకారం చేసినటువంటి దేవాలయ కమిటీల చైర్మన్లు అందరికీ ముందుగా నాయకులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ప్రతి ఒక్కరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. మన ప్రియతమ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మన ప్రాంతం మంత్రపురి అని వేదాలకు నిలయంగా పేరు ఉంది అని మన ప్రాంతంలో అనేక దేవాలయాలు పుణ్యక్షేత్రలకు నిలయం అని నాయకులు అన్నారు.

రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి లక్షలాది మంది భక్తులు తరలివస్తారని వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయాల్లో అన్ని వస్తువులను కల్పించాలని పాలకవర్గ సభ్యులందరూ సమన్యాయంతో పనిచేసుకుంటూ ముందుకెళ్లాలని రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఈ ప్రాంత అభివృద్ధికి వారు ఎంతో కృషి చేస్తున్నారని గోదావరి వద్ద పుష్కర ఘాట్ల పనులు శరవేగంగా సాగుతున్నాయని అతిపెద్ద ఘాటును నిర్మిస్తున్నారు, స్థానాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకుంటూ వారు ఈ మంథని పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారు చేస్తున్నటువంటి పనులలో ప్రతి ఒక్కరు బాగాస్వాముల ఈ మంథని పట్టణ అభివృద్ధికి, దేవాలయలకు సహకరించాలని దేవాలయాల్లో ప్లాస్టిక్ నిషేధం చేయాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని నాయకులు అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి.ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్, ముస్కుల సహేందర్ రెడ్డి కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశాలలో మహిళలను వేధిస్తే కఠిన చర్యలు : డాక్టర్ అనితా రెడ్డి

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, వరంగల్ ఆధ్వర్యంలో మేనేజర్ శ్రీనివాస్ అధ్యక్షతన సుబేదారీ లోని వారి కార్యాలయంలో పోష్ చట్టం -2013 పై అవగాహన కార్యక్రమం మరియు సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా పోష్ కమిటీ కన్వీనర్ మెంబర్, ట్రైనర్ మరియు అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి (పోష్) చట్టం -2013 పై అవగాహన సదస్సు నిర్వహిం చడం జరిగింది , ఉద్యోగస్తులకి చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, పోష్ చట్టం పై అవగాహన కల్పిం చారు ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ చట్టాల పై పూర్తిగా అవగాహన ఉన్నప్పుడే వాటిని వినియో గించు కోగలుగుతారని అన్నా రు, పోష్ చట్టం-2013 పై మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులు, నిరాదరణ, నిషేధం మరియు పరిహార చట్టాన్ని పోష్ చట్టం అంటారని ఈ చట్టం పై అవగాహన కలిగి ఉంటే ఉద్యోగాలు చేసే ప్రదేశాలలో మహిళలు తమను తాము సమస్యలు వస్తే ఎలా రక్షించు కోవాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఎలా, ఎవరికి ఫిర్యాదు చేయాలి అని మహిళలు తెలుసుకుని అర్థం చేసుకుంటే ధైర్యంగా సమస్య లు ఎదుర్కోగలుగుతారని అన్నారు,అందుకే ఈ కార్యక్ర మం మహిళలకోసం ఇక్కడ నిర్వహించామని ఇది మహిళ లకు మంచిగా ఉపయోగపడే కార్యక్రమం అన్నారు, పని ప్రదేశాలలో మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకోబడతా యని అన్నారు..



ప్రతి సంస్థలు, ఆఫీసులు,స్కూల్స్, కళాశా లలు, మాల్స్ ఇలా ప్రతి సంస్థలలో పోష్ కమిటీలు ఏర్పాటు చేసి కమిటీ మెంబర్స్ పేర్లు, సెల్ నెంబర్లలతో సహ వాటిని కార్యాలయాలలో అందరికి కనిపించేలా ఏర్పాటు చేయాలని అన్నారు అలాగే ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటు చేయాలని,ఫిర్యాదులు గోప్యం గా ఉంచబడతాయని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, వ్యవ సాయం చేసే చోట, రైతులకు, కూలీలకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని అన్నారు, ఈ చట్టం పై గ్రామ స్థాయి నుండి కార్పొరేట్ స్థాయి వరకు అవగాహన అవసరం అని అన్ని డిపార్ట్మెంట్స్, స్వచ్ఛంద సంస్థలు కన్వర్జెన్సీ సమన్వ యం తో కలిసి పని చేస్తూ అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, అనంత రం పోస్టర్లు ఆవిష్కరించారు,ఈ కార్యక్ర మంలో డాక్టర్ అనితా రెడ్డి, ప్రజ్వల సంస్థ రాంమూర్తి, శ్రీనివాస్, రమేష్, , పోష్ కమిటీ సభ్యులు, మహిళలు సిబ్బంది పాల్గొన్నారు.

మంథని శ్రీ వాసవి దేవాలయంలో ఘనంగా నవదుర్గ సాహితీ సువాసిని పూజ..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్

దేవీ నవరాత్రులలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం జరగిన నవదుర్గ సాహిత సుహాసిని పూజ కార్యక్రమమునకు ఆర్యవైశ్య మహిళా సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్ మాట్లాడుతూ ఆర్య వైశ్య సంఘం లో జరిగే ప్రతి కార్యక్రమం విజయవంతం కావడానికి ముఖ్యంగా ఆర్య వైశ్య సోదరీమణుల సహకారం పూర్తి స్థాయిలో సహకారం అందించడం వలన ప్రతి కార్యక్రమం విజయవంతం అయినది వీరికి తోడుగా నా వైశ్య సోదరులు కూడా నాతో పాటు గా ఉండి సంఘం ప్రతి కార్యక్రమం విజయవంతం చేయడం లో సహకరించి విజయవంతం చేస్తున్నారు. అందరికి పేరు పేరు నా ప్రత్యేక ధన్యవాదములు.. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ స్టేట్ జనరల్ సెక్రటరీ కొమురవెల్లి విజయ్



కుమార్ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్ పట్టణ కోశాధికారి మనోహర్ ఉపాధ్యక్షులు వోలల్ల నాగరాజు,రాచర్ల నాగరాజు ఆలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు రేపాల ఉమాదేవి అధ్యక్షురాలు రాచర్ల తిరుమల సంఘం సోదర సోదరీమణులు తదితరులు పాల్గొనడం జరిగింది..

మార్కండేయ మందిర నిర్మాణానికి విరాళం అందించిన రాంపల్లి ప్రశాంత నాగేశ్వర్ దంపతులు

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్పల్లి పట్టణంలో బుధవారం గౌరమ్మ వంటిల్లు మెస్ రెస్టారెంట్ గౌరమ్మ చారిటబుల్ ట్రస్ట్ మెట్ పల్లి నిర్వాహకులు శ్రీమతి శ్రీ రాంపల్లి ప్రశాంత నాగేశ్వర్ దంపతులు అక్షరాల యాభై ఒక్క వెయ్యి నూట పదహారు రూపాయలు 51,116హొహొవిరాళంగా ఇచ్చి మెట్పల్లి పట్టణ శ్రీ శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణంలో శాశ్వత సభ్యులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది. పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం మాట్లాడుతూ వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ శివభక్త మార్కండేయ స్వామి శ్రీ శక్తి గణపతి శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ద్యావనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్, అన్నం నాగరాజ్ కోశాధికారి



బేతు భాస్కర్,సహాయ కార్యదర్శి నడికట్ల సత్యనారాయణ ప్రచార కార్యదర్శి ధ్యావనపల్లి గణేష్ కార్యవర్గ సభ్యులు గురూడు హన్మాండ్లు మరియు గుజ్జేటి శ్రీనివాస్హొహొతుమ్మ రాజ్ కుమార్ మిట్టపల్లి రాము జక్కని నందుహొహొగోదావరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరూ రాజీ కుదుర్చుకోవడం ద్వారా పెండింగ్ కేసులకి మోక్షం : సివిల్ జడ్జి అజయ్ కుమార్

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్పల్లి ఇద్దరూ పరస్పరం రాజీ కుదుర్చుకోవడం ద్వారా పెండింగ్ కేసులకి మోక్షం లభిస్తోందని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్హొహొఅజయ్ కుమార్ పేర్కొన్నారుహొహొమండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో బుధవారం మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 21 న చెక్ బౌన్స్ కేసులకి సంబంధించి దేశవ్యాప్తంగా ప్రత్యేక అదాలత్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు చెక్ బౌన్స్ కేసుల్లో ఇద్దరూ పరస్పరం రాజీ పడటం వల్ల సమయం తో పాటూ ఖర్చులు కూడా ఆదా అవుతాయని తెలిపారుహొహొకక్షి దారుల రాజీ కోసం ఇరుపార్టీల న్యాయవాదులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేసారు ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డిహొహొఅడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హఫీజ్హొహొలోక్



అదాలత్ మెంబెర్స్ వడ్డేపల్లి శ్రీనివాసన్ జేడి సుధాకర్ మీడియాషన్ కో ఆర్డినేటర్లు బక్కూరి రమేష్ వేణు గోపాల్ పసునూరి శ్రీనివాస్ న్యాయవాదులు కోటగిరి వెంకటస్వామి పుప్పాల లింబాద్రి ఎలముల రాంబాబు గుమ్మడి రాజేశ్వర్, మగ్గిడి నర్సయ్య కోల అశోక్ కాజీపేట స్రవంతి మామిడిపల్లి విజయలక్ష్మిహొహొవెల్మల స్వప్నహొహొరజిత ఉన్నారు.

కాజిపేట్ సోమిడి యాదవ పరపతి సంఘం ఆధ్వర్యంలో దసరా బోనస్ 233 సభ్యులకు 5000/- పంపిణీ..

ముఖ్యఅతిథిగా తాజా మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

యాదవ పరపతి సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్య లకు దసరా పండుగ మరియు 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25వ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభ సందర్భంగా రూ.5,000 చొప్పున 233 సభ్యులకు దసరా బోనస్ పంపిణీ చేయ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 62వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై తన చేతుల మీదుగా బోనస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ మెరుగు రాజయ్య యాదవ్, గౌరవ అధ్యక్షులు మంతుర్తి తిరుపతి యాదవ్, రాజారపు బుచ్చయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి మంత్రి కుమార్ యాదవ్, క్యాషియర్లు మేకల కుమార్ యాదవ్, జక్కు రమేష్ యాదవ్ పాల్గొన్నారు.అలాగే పెరికేటి సమ్మయ్య యాదవ్, జక్కుల మల్లేష్ యాదవ్, మంతుర్తి బొందాలు యాదవ్, ఉప్పలయ్య యాదవ్, పోర్ల రమేష్ యాదవ్, గట్టయ్య, పెద్ద గొల్ల కొరక్క, ఓజ్జా రాజక్క, జక్కుల



జంపయ్య, టేకుమట్ల గట్టయ్య, తోటకూర వెంకట య్య తదితరులు పాల్గొన్నారు. సంఘం ఆధ్వర్యంలో సభ్యుల కు దసరా బోనస్ అందజేయ డం పట్ల సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.ప్రజలందరికీ దేవీ నవరాత్రుల శుభాకాంక్షలు, ముందస్తు విజయదశమి మరియు దీపావళి శుభాకాం క్షలు అని, మాజీ 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ తెలిపారు.

తెలంగాణ ఉద్యమ కళాకారుడు మధుకర్‌కు ఉద్యోగం కల్పించాలి.. తెలంగాణ సాంస్కృతిక సారథిలో అవకాశం కల్పించాలని విజ్ఞప్తి..



కాళేశ్వరం, ప్రత్యక్ష సాక్షి కిషన్ మహదేవపూర్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో తన పాటలతో ప్రజలను చైతన్యపరిచి, ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన కళాకారుడు మంచినీళ్ల మధుకర్‌కు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చి, ఉద్యోగ అవకాశం కల్పించాలని కళాభిమానులు కోరుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో ఉద్యమ గీతాలు రాసి, స్వయంగా ఆలపిస్తూ ప్రజల్లో తెలంగాణ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసిన మధుకర్ నేడు నిరుద్యోగిగా జీవనం సాగిస్తుండటం బాధాకరమని వారు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా నిర్వహించిన ధూంధాం కార్యక్రమాల్లో పాల్గొన్న మధుకర్ తన పాటల ద్వారా ఉద్యమకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ప్రజల ఆకాంక్షలను తన గేయాల ద్వారా చాటిచెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కళారూపాలను ఆయుధంగా మలుచుకొని ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించారు.

తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర ఎంతో కీలకమైంది. ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్యపరిచిన కళాకారులను ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథిలో భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలు చేపట్టినప్పుడు మంచినీళ్ల మధుకర్ సేవలను పరిగణనలోకి తీసుకొని, అర్హతలు మరియు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

తెలంగాణ కోసం పాటలు పాడి, ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న కళాకారులకు తగిన గుర్తింపు లభించినప్పుడే తెలంగాణ ఉద్యమ లక్ష్యాలకు, కళాకారుల త్యాగాలకు నిజమైన గౌరవం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం మంచినీళ్ల మధుకర్ వంటి ఉద్యమ కళాకారుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని, వారి జీవనోపాధికి భరోసా కల్పించే దిశగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు

తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శిగా కంతి మోహన్..

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్పల్లి తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయం బుధవారంహొతెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కంతి మోహన్ రెడ్డిని నియమిస్తున్నట్టు పార్టీ వ్యవస్థాపక అధినేత ప్రొఫెసర్ కోదండరాం ప్రకటించారు. 2026-28 సంవత్సరాలకి సంబంధించి ఆయన పార్టీ నూతన కార్యవర్గాన్ని మంగళవారం హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయం లో ప్రకటించారుహొహొఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూహొహొగత కొన్ని సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధికి మోహన్ రెడ్డి చేసిన సేవల్ని గుర్తించి ఇట్టి నియామకం చేపట్టినట్టు తెలిపారు ఇకముందు రాష్ట్ర స్థాయిలో ఆయన సేవల్ని వినియోగించు కుంటాం అని పేర్కొన్నారు కార్యకర్త నుండి కార్యదర్శి వరకు కంతి మోహన్ రెడ్డి 2018 సంవత్సరంలో అప్పటి టీఆరెస్ పార్టీ వీడి టిజెయాస్ లో చేరారుహొహొఅనంతరం ఆయన సేవల్ని గుర్తించిన ప్రొఫెసర్ కోదండరాం కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జీగా నియమించారుహొహొఅనంతరం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా పార్టీ ఇంచార్జిగా కూడా మోహన్ రెడ్డి పనిచేసారుహొహొ2018 మరియు 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఆయన కాంగ్రెస్హొహొటిజెయాస్ పొత్తులో భాగంగా కోరుట్ల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశించారుహొహొ2024 లో పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా మోహన్ రెడ్డి నియామకం అయ్యారు..

తాజాగా ఆయన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు రాజకీయ ప్రస్థానం ఇబ్రహీంపట్నం లో జన్మించిన మోహన్ రెడ్డి 1997 లో లా పూర్తిచేసి మెట్ పల్లి కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ ప్రారంభించారుహొహొఅనతికాలంలోనే బార్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉపాధ్యక్షులుగా పనిచేసిన ఆయన పోటీచేసిన నాలుగు సార్లు మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా విజయం



సాధించారుహొహొకేవలం 18 ఏళ్ల వయసులోనే యూత్ కాంగ్రెస్ లో చేరిన ఆయన కేవలం 21 ఏళ్ల వయస్సులోనే సింగిల్ విండో ఎన్నికల్లో పోటి చేసి రాజకీయ ఆరాంగేట్రం చేసారు 2001లో ఇబ్రహీంపట్నం ఎంపిటీసిగా కాంగ్రెస్ టికెట్ నుండి పోటి చేసిన ఆయన కేవలం ఒక్క ఓటుతో ఓడిపోయి ఎంపిపి అవకాశాన్ని చేజర్చుకున్నారు అదే సంవత్సరం ఇబ్రహీంపట్నం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కూడా పోటి చేసి కేవలం 23 ఓట్లతో ఓడిపోయారుహొహొ2006 లో కూడా ఇబ్రహీంపట్నం జెడ్పిటీసిగా కేవలం 211 ఓట్లతో మరోసారి ఓడిపోయారుహొహొఅనంతరం అదే సంవత్సరం ఇబ్రహీంపట్నం సర్పంచ్ గా పోటి చేసి 2011 వరకు గ్రామానికి సేవలు అందించారు 2008 నుండి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం లో పాల్గొనిహొహొఅనేక పోలీస్ కేసులు ఎదుర్కొనిహొహొటీఆరెస్ లో చేరిన ఆయన, అనంతరం టీఆరెఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో విభేధించి చివరికి 2018 లో ప్రొఫెసర్ కోదండరాం సిద్ధాంతలకి ఆకర్షితులు అయి టిజెయాస్ లో చేరారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com